క్లుప్తంగా

రైస్ కార్డుల పంపిణీ



యండగండిలో రైస్ కార్డు అందిస్తున్న సర్పంచ్

ఉండి: జగనన్న పాలనలో అర్హత ఉంటే చాలు సంక్షేమ లబ్ధి అందుకోవచ్చని యండగండి సర్పంచ్ గోగులమూడి దినకృష్ణమూర్తి అన్నారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో 11 మంది లబ్ధిదారులకు కొత్త రైస్ కార్డులను ఆయన అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల బీసీసెల్ కన్వీనర్ జి.సుందర్ కుమార్, వీఆర్వో గణపతిరావు పాల్గొన్నారు.

పింఛన్ మొత్తం పెంచాలి

భీమవరం: దివ్యాంగులకు పింఛన్ మొత్తం పెంచడంతో పాటు ఉచితంగా బియ్యం కార్డులు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని మానవహక్కుల సంఘం లీగల్‌సెల్ ఎన్‌జేఓ చైర్మన్ యళ్ల హానోక్ వర్ధన్ అన్నారు. సోమవారం భీమవరంలో నిర్వహించిన నియోజకవర్గ దివ్యాంగుల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం అధ్యక్షుడు డి సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 40 శాతం అంగవైకల్యం ఉన్న వారికి గ్యారంటీ లేని బ్యాంకు రుణాలు రూ. లక్ష రుణం ఇప్పించాలని కోరారు.

24, 25 తేదీల్లో ఆడుదాం ఆంధ్ర పోటీలు

ఉండి: నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ఈ నెల 24, 25 తేదీల్లో నిర్వహించనున్నట్టు నియోజకవర్గ ప్రత్యేకాధికారి జీవీకే మల్లికార్జునరావు తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఉండిలో క్రికెట్, ఖోఖో, బ్యాడ్మింటన్, ఉప్పులూరులో కబడ్డీ, మహదేవపట్నంలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా సోర్ట్స్ కిట్లను అధికారులు ప్రదర్శించారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రాజా



రాజాను అభినందిస్తున్న ఆర్యవైశ్యులు

పాలకోడేరు: శ్రీ వాసవీ ఆర్యవైశ్య సంఘం శృంగవృక్షం అధ్యక్షుడిగా గ్రంధి రాజా ఎన్నికయ్యారు. రాజా మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సంఘ సభ్యుల అభ్యున్నతికి తాను కృషి చేస్తానని, తనను ఎన్నుకొన్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాజాను సంఘ సభ్యులు అభినందించారు. గత అధ్యక్షుడు అత్తిలి సూర్యప్రకాశరావు ఇటీవల మృతి చెందడంతో ఆయన స్థానంలో రాజాను ఎన్నుకున్నారు. సంఘ పెద్ద కొర్లపాటి నారాయణరావు ఈ ఎన్నికలు నిర్వహించారు.

టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ



పట్టాలు అందజేస్తున్న నాగేశ్వరరావు

భీమవరం (ప్రకాశంచౌక్): పేదలకు టిడ్కో ఇళ్లను (300 అడుగు) ఉచితంగా అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు అన్నారు. సోమవారం భీమవరం 1వ వార్డులో టిడ్కో లబ్ధి దారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా కామన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ టిడ్కో ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేశారని మొదటి విడతలో 5,800 ఇళ్లను లబ్ధిదారులకు అందజేశామన్నారు. పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, పార్టీ నాయకులు ముత్యాల రామారావు, పాలవెల్లి మంగ, మానేపల్లి నాగేశ్వరరావు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, ఇంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

స్తంభం ఎక్కిన యువకుడు

ఆకివీడు: మండలంలోని కొలిగిగూడెంలో సోమవారం మతిస్థిమితం లేని యువకుడు విద్యుత్ స్తంభం ఎక్కడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. పమిడి శ్రీను (48) స్థానికులు కొడతారని భయంతో స్తంభం ఎక్కాడు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక అధికారి మోహనరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఘటనా స్థలికి వచ్చి శ్రీనుని సురక్షితంగా కిందికి దింపారు. శ్రీనును పోలీసులకు అప్పగించామన్నారు. శ్రీనుకి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఉండి: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటనపై ఆసుపత్రి నుంచి అందిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మహదేవపట్నం రామాలయం వీధికి చెందిన బండారు రామకృష్ణ(35) అనే వ్యక్తి ఈ నెల 19న మద్యం సేవించి ఇంటి ప్రాంతంలో పడి ఉన్నాడు. దీంతో అతని తండ్రి శేషారావు రామకృష్ణను భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడినుంచి ఆసుపత్రికి చేరుకున్న రామకృష్ణ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు.

వైభవంగా శ్రీరామ శోభాయాత్ర



అన్న సమారాధన చేస్తున్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



ఉండి : మహదేవపట్నంలో శోభాయాత్రలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

భీమవరం: అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా సోమవారం భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జైశ్రీరామ్ అంటూ భారీర్యాలీ నిర్వహించారు. ముందు గా కళాశాల ప్రాంగణంలోని గణపతి, ఆంజనేయస్వామి ఆలయాల్లో పాదుకులకు ప్రత్యేక పూజలు చేసి అఖండ జ్యోతి వెలిగించారు. ఆదర్శనగర్ కోదండ రామాలయం, చినఅమిరంలో పూజలు చేశారు. విద్యార్థుల నృత్యాలతో ఆధ్యాత్మిక శోభాయాత్రగా విశేషంగా ఆకట్టుకుంది. కళాశాల పాలకవర్గం ఉపాధ్యక్షుడు సాగి విఠలరంగరాజు, ప్రిన్సిపల్ కెవి మురళీకృష్ణంరాజు, పి సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

●కాస్మోక్లబ్ ఆధ్వర్యంలో.....

రామమందిరం ప్రారంభం సందర్భంగా భీమవరం కాస్మోక్లబ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బాలరాముడిని కనులారా తిలకించే భాగ్యం అందరికీ కలిగిందని క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు అన్నారు. ర్యాలీ కోర్టు సమీపదాయాల నుంచి పాట్టి శ్రీరాములు విగ్రహం వరకు సాగింది. ఈకార్యక్రమంలో క్లబ్ కో కన్వీనర్ ఒబిలి శ్రీను, భట్టిప్రోలు శ్రీనివాసరావు, కారుమూరి సత్యనారాయణమూర్తి, గుండు సుధీర్, కనగర్ల కిశోర్, తటవర్తి బదరి, రేపాక మణి తదితరులు పాల్గొన్నారు.

అంతా రామమయం..

భీమవరం(ప్రకాశం చౌక్): అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని కోట్లాది మంది ప్రజలు రామ నామం జపిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరంలో క్షత్రియ యూత్ స్థానిక అడ్డ వంతెన వద్ద శ్రీసీతారాముల కల్యాణం, భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముందుగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భారీ అన్న సమారాధనను ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పీవీఎల్ నరసింహారాజు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాస్ వర్మ, గొట్టుముక్కల సత్యనారాయణ రాజు, గొట్టుముక్కుల పద్మరాజు, ఏఎస్ రాజు, ఎఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, కొప్పర్తి వీర రాఘవులు, గొట్టుముక్కల సత్యనారాయణ రాజు, కైలా పాండురంగారావు, కొల్లి ప్రసాద్, చెల్లబోయిన సూర్యప్రకాష్, క్షత్రి యూత్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. పంచారామ క్షేత్రం వద్ద ఉదయం హనుమాన్ భక్త సమాజం ఆధ్వర్యంలో రామకీర్తనలు, భజన, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భీమవరం జువ్వలపాలెం రోడ్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో దీపాలతో జైశ్రీరామ్ నామాన్ని వేశారు. ఆలయ ధర్మకర్తలు, కమిటీ, స్థానికులు పాల్గొన్నారు.

జై శ్రీరామ్.. జై శ్రీరామ్

కాళ్ల: అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం జై శ్రీరామ్ నామ స్మరణతో గ్రామాలు మార్మోగాయి. రామాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వీధుల్లో శ్రీరాముని శోభాయాత్ర నిర్వహించారు. మేళ తాళాలు, బాణసంచా కాల్పులు, కోలాటాల ప్రదర్శనలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. బాల రాముని విగ్రహ ప్రతిష్ఠను ప్రజలు ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా భక్తులు వీక్షించారు. రామాలయాల వద్ద భారీ అన్నసమారాధనలు ఏర్పాటుచేశారు. కాళ్ల, ఏలూరుపాడు, జువ్వలపాలెం, పెదఅమిరం, జువ్వలపాలెం, కోపల్లె, కోమటిగుంట, బొండాడ, కాళ్లకూరు, దొడ్డనపూడి, వేంపాడు, సీసలి, కలవపూడి, ప్రాతాళ్ళమెరక, కోలనపల్లి, మాలవానితిప్ప, పల్లిపాలెం తదితర గ్రామాల్లోని రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, గాదిరాజు సుబ్బరాజు శ్రీరాముని సేవలో తరించారు.

దీపోత్సవం

కాళ్ల మండలం కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సాయంత్రం దీపోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా సిబ్బంది, మహిళలు దీపాలు వెలిగించారు. ఆలయ ఈఓ మోకా అరుణ్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మార్మోగిన శ్రీరామ నామస్మరణ

ఉండి: గ్రామాల్లో శ్రీరామనామ స్మరణ మార్మోగింది. అయోధ్య కార్యక్రమాన్ని వీక్షించేలా ఉండి శివాలయంలో ఏర్పాట్లు చేశారు. ఉండి సెంటర్లో పానకం పంపిణీ చేశారు. ఉండిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉండి శ్రీరామక్షేత్రంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు గ్రహీత చిన్నారి బొలిశెట్టి చేతన భగవద్గీత పారాయణం చేశారు. ఏడేళ్ల వయసులో 100 పారాయణాలు పూర్తి చేసిన చేతనను ఆలయ నిర్వాహకులు సత్కరించారు. మహదేవపట్నంలోని ఉప్పరగూడెం రామాలయంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ప్రత్యేక పూజలు చేశారు. శోభాయాత్రలో పాల్గొని మాట్లాడారు. శ్రీరాముని వలె ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి చేస్తోన్న మంచి రావణులు వంటి ప్రతిపక్షాలకు కనిపించడం లేదని ఆరోపించారు. రామబాణాన్ని ఎవ్వరూ అడ్డుకోలేనట్టే జగన్ ప్రజలకు చేసిన మంచిని ఎవ్వరూ అడ్డుకోలేరని, ప్రజల ఆశీస్సులతో జగన్ మళ్లీ విజయం సాధించడం తథ్యమని అన్నారు. ఉప సర్పంచ్ ముదునూరి సుబ్బరాజు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు బాలం తులసి, మాజీ సర్పంచ్ వేగేశ్న రాంబాబు రాజు, వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు, శోభాయాత్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆకివీడులో సంబరాలు

ఆకివీడు: బాలరాముని సంబరాలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మాదివాడ రామాలయంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు, మోటుపల్లి రామ వరప్రసాద్ ఆధ్వర్యంలో, సంతపేట కళ్యాణ రామాలయం వద్ద, సిద్దాపురం కోదండ రామాలయం వద్ద పూజలు చేశారు. బి డాక్టర్ వీధిలోని ఫ్యాన్సీ షాపు వద్ద వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. వెంకోపేట రామాలయం వద్ద ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటు చేసి బాలరాముని విగ్రహ ప్రతిష్టను భక్తులు తిలకించారు. బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర

పాలకోడేరు: పాలకోడేరు, శృంగవృక్షం, పెన్నాడ, విస్సాకోడేరు, గొల్లలకోడేరు, గరగపర్రు, గొరగనమూడి, కొండేపూడి, వేంద్ర, కోరుకొల్లు తదితర గ్రామాల్లో జైశ్రీరామ్ అంటూ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. భక్తాంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి భజనలు, బాణసంచా కాల్పులు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలు పంచారు. భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద 108 దీపాలను వెలిగించారు. కొత్తపల్లి కాశీ విశ్వనాధరాజు, దెందుకూరి వెంకటరాజు, బి.పద్మావతి, స్వామి నూకల పెదబాబు, గునుపూడి శ్రీనివాస్, న్యాయవాది రమేష్, ఆదాల కృష్ణమోహన్, నరేష్, ఆదాల అప్పారావు, నడి పల్లి సత్యనారాయణ, సురేష్, ఆదాల నరసింహారావు, వల్లూరు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఆదాల లక్ష్మీ తులసి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా జైశ్రీరామ్

వీరవాసరం: అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా వీరవాసరం మండలంలో పలు గ్రామాల్లో జై శ్రీరామ్ నామస్మరణతో గ్రామాలు మార్మోగాయి. రామాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వీధుల్లో శ్రీరాముని శోభాయాత్ర నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అడ్డాల పుష్ప దుర్గా రమేష్ దంపతులు, నారాయణం పద్మనాభాచార్యులు, గుడాల సత్తిబాబు దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామ నామస్మరణలో గ్రామాలు



పుష్పాలంకరణలో కోదండ రామస్వామి

భీమవరం అర్బన్: మండలంలోని గొల్లవానితిప్ప, యనమదుర్రు, దిరుసుమర్రు, కొమరాడ, అనాకోడేరు, రాయలం, చినఅమిరం, తాడేరు, బేతపూడి, దొంగపిండి, కొత్తపూసలమర్రు, లోసరి, నాగిడిపాలెం, తోకతిప్ప, వెంప, తుందుర్రు తదితర గ్రామాలు శ్రీరామ నామ స్మరణతో మార్మోగాయి. ప్రజలు సాయంకాలం గొల్లవానితిప్పలో కోదండరామాలయం వద్ద దీపాలంకరణ చేశారు.



శ్రీరాంపురంలో సీతారాముల కల్యాణం దృశ్యం



కాళ్ల : ఏలూరుపాడు గ్రామంలో శ్రీరాముని శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



పాలకోడేరు : బైక్ ర్యాలీలో జైశ్రీరామ్ అంటూ నినదిస్తున్న భక్తులు



ఆకివీడు : మండలంలోని మాదివాడ రామాలయంలో పూజలు చేస్తున్న దృశ్యం



ఉండి : శ్రీరామక్షేత్రంలో భగవద్గీత పారాయణం చేస్తున్న చేతన

భీమవరంలో అభివృద్ధి పరుగు



33వ వార్డులో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రెండవ పట్టణంలో సుమారుగా 1.60 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఏ వార్డుకు వెళ్లినా సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను ప్రజలు సూచనల మేరకు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ముందుగా రూ.64 లక్షలతో అభిరుచి హోటల్ నుంచి శ్రీరాంపురం కల్వర్టు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి రోడ్డు వరకు నిర్మాణం చేసిన బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం 32వ వార్డులో చెట్లు కింద సాయిబాబా గుడి వద్ద రూ.42.30 లక్షలతో వినాయక విగ్రహం నుంచి నేతాజీ వీధి వరకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైయినేజీలను, రూ. 13 లక్షలతో ప్రశాంతి నగర్ 10వ నంబర్ ఎస్ ఎల్ వి టవర్స్ వరకు నిర్మాణం చేసిన సీసీ రోడ్ ను, రూ.25 లక్షలతో ప్రశాంతి నగర్‌లోని నేతాజీ వీధిలో నిర్మాణం చేసిన సీసీ రోడ్డు , సీసీ డ్రైయినేజీ స్లాబ్ కల్వర్ట్ ను, 31 వ వార్డులో రూ.16.50 లక్షలతో నూతనంగా నిర్మాణం చేసిన బీసీ కాలనీ మెయిన్ రోడ్డును ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. గత నాలుగున్నర ఏళ్లుగా రూ.100 కోట్లకు పైబడి నిధులను భీమవరం పట్టణ అభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలన పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎఇ శ్రీధరావు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, రెండో పట్టణ జెసిఎస్ కన్వీనర్ గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, కొప్పర్తి వీర రాఘవులు, కామన నాగేశ్వరరావు, ఏఎస్ రాజు, కొల్లి ప్రసాద్, రేవూరి గోగురాజు, బొర్రా వాసు, చెన్ను చంటి, చెల్లబోయిన సూర్య ప్రకాష్, మానేపల్లి నాగన్న బాబు, గంటా సుందర్ కుమార్, పాలవల్స జోసె, కంఠకట్ల ఎల్విన్, కైలా పాండురంగారావు, అడబాల రామకృష్ణ, అడబాల నూకరాజు, అభిరుచి వంశీ, పిప్పళ్ళ నాని, చిగురుపాటి స్వామి రాజు, ముత్యాల బుజ్జి, గొట్టుముక్కల పద్మరాజు,మెట్ల మురళి, ముసునూరి నరసింహమూర్తి, ఎంకల ధర్మారావు, నందమూరి అంజనేయులు, వర్రి ఏసుబాబు, తాళ్లపూడి పరదేశ్వరరావు, ముద్దే రామభద్ర గౌడ్, నిమ్మల బాలసుబ్రమణ్యం, మేక శ్రీను, ఉయ్యాల వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉండి నియోజకవర్గం ఓటర్లు 2,22,999



మాట్లాడుతున్న ఈఆర్వో మల్లికార్జునరావు

ఉండి: ఉండి నియోజకవర్గంలో మొత్తం 2,22,999 మంది ఓటర్లు ఉన్నట్టు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, డీపీఓ మల్లికార్జునరావు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. తుది జాబితా మేరకు 238 పోలింగ్ కేంద్రాల్లో పురుష ఓటర్లు 1,09,414 మంది, మహిళా ఓటర్లు 1,13,583 మంది ఉన్నట్టు చెప్పారు. మండలాల వారీగా ఉండిలో పురుషులు 25,423, స్త్రీలు 26,518, కాళ్లలో పురుషులు 27,790, స్త్రీలు 28,321, ఆకివీడులో పురుషులు 29,010, స్త్రీలు 30,497, పాలకోడేరులో పురుషులు 27,191, స్త్రీలు 28,247 మంది ఉన్నట్టు తెలిపారు. దివ్యాంగ ఓటర్లు మొత్తం 2,920 మంది ఉన్నట్టు చెప్పారు. కొత్తగా 5,024 మంది ఓటు నమోదు చేసుకున్నట్టు తెలిపారు. అత్యధికంగా పురుష, మహిళా ఓటర్లు ఆకివీడు మండలంలో ఉన్నట్టు చెప్పారు. థర్డ్ జెండర్ ఓట్లు ఆకివీడు, కాళ్ల మండలంలో ఒక్కొక్కటి చొప్పున నమోదైనట్టు తెలిపారు.

ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలి



ఫ్రీట్ మిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని, దీనిలో భాగంగా మన్యం మహిళలకు ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో 17వ వార్డులో ద్వారా మహిళా సిహెచ్ సుధారాణి పేపర్ ప్లేట్ మిషన్ ఏర్పాటు చేసుకుంది. ఈ మిషన్‌ను సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యులకు సుస్థిర జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంలో భాగంగా జగనన్న మార్ట్‌లు, ఈ మార్ట్‌లు, అర్బన్ మార్కెట్లు, చేయూత జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తక్కువ వడ్డీకి రుణం పొంది యూనిట్ ఏర్పాటు చేసుకున్న సుధారాణిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్ కృపామణి, సీఎంఎం సిహెచ్ నానిబాబు ,సీఓలు సంతోషమ్మ, జయకృష్ణ, పెద్దింట్లమ్మ ,డీఆర్పీ ఉమ, సమాఖ్య ఆర్పీలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

భర్త అత్తమామలపై కేసు

పాలకోడేరు: కోడలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్తింటి వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గొల్లకోడేరు సంఘం ఆపార్ట్‌మెంట్‌కు చెందిన కలిదిండి ఇందిరకు తెలంగాణ సరూర్‌నగర్‌కు చెందిన ప్రవీణ్ వర్మకు 2011లో వివాహమైంది. ఆ సమయంలో రూ.12 లక్షలు, 26 కాసుల బంగారం కానుకగా ఇచ్చారు. వారి ఆమెకు ఒక అబ్బాయి పుట్టాడు. అబ్బాయి ఆటిజం తో పుట్టడంతో నాటి నుండి అత్తింటి వేధింపులు మొదలయ్యాయని ఇందిర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె భర్త ప్రవీణ్ వర్మ, అత్త మామ ఆడపడుచుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు.

కులగణన సర్వే పరిశీలన

పాలకోడేరు: కుముదవల్లి గ్రామంలో చేపట్టిన కులగణన సర్వేను డివిజనల్ అభివృద్ధి అధికారి అడబాల వెంకట అప్పారావు సోమవారం పరిశీలించారు. రామాలయం వీధి, గరువు, చర్చి ఏరియా తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. తప్పులేకుండా సర్వే చేయాలని పంచాయతీ కార్యదర్శి రాజేష్, వీఆర్వో సుబ్రహ్మణ్యంలకు సూచించారు.

ప్రకటన

[illegible]

గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యం అద్భుతం



ఐయినిభీమవరం రోడ్డులో మండల స్థాయి విజేతలకు మెడల్స్ అందిస్తున్న దృశ్యం

ఆకివీడు : గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యం అద్భుతమని, క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి తెలిపారు. స్థానిక అయిభీమవరం రోడ్డులోని స్పోర్ట్స్ అకాడమీ ప్రాంగణంలో మండల స్థాయి విజేతలకు మెడల్స్ అందజేశారు. మురళి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ఉన్నతికి ఆడుదాం ఆంధ్ర దోహదపడుతుందన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు మాట్లాడుతూ సీఎం జగన్ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విజేతలు నియోజకవర్గ పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరిని జయలక్ష్మి, మెప్మా అధ్యక్షురాలు మోరా అప్పారావు, దొడ్డి జగదీష్, నాయకులు ఎన్వి హుస్సేన్, ఎండీ అలీ, శిరపు శ్రీనివాస్, కమిషనర్ జి.కృష్ణ మోహన్, పీడీలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏళ్లనాటి సమస్యలకు పరిష్కారం



మహదేవపట్నంలో శంకుస్థాపన చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామాల అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఏళ్లనాటి సమస్యలు పరిష్కారమవుతున్నాయని, గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. సోమవారం ఉత్తరపాలెం, రామచంద్రాపురం ప్రాంతాల్లో గ్రామ ఉపసర్పంచ్ ముదునూరి సుబ్బరాజు ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణ పనులకు పీవీఎల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.5 లక్షలతో మహదేవపట్నం రెండో సచివాలయం పక్కన సీసీ రోడ్డు, ఉప్పరగూడెంలో రూ.5 లక్షలతో పక్కా డ్రెయిన్, రామచంద్రాపురంలో రూ.10 లక్షలతో పక్కా డ్రెయిన్ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ప్రజల కోసం ఎందాకైనా, ఎంతటి త్యాగాలకైనా సిద్ధమైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వెనుకడుగు లేదన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు బాలం తులసి, వేగేశ్న రాంబాబురాజు, కడలి శ్రీనివాస్, బొక్కా శ్రీను, డి.భానుప్రసాద్, వస్సల నారాయణ, సుంకర శివ, సుంకర సింగినాయుడు, సేనాపతి బాపూజీ, అచ్చియ్య, గ్రామ కార్యదర్శి కె.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, ఇతరత్రా ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
భీమవరం డివిజన్
90102 23729
Office mail : tpgadvt@gmail.com